అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి


సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి

కల్వకుర్తిరూరల్: అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తాండ్రలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీహాల్‌ను, అదేవిధంగా రూ.10 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సొంత గ్రామాలను అభివృద్ధికి దాతలు ముందుకు రావాలన్నారు. సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.10 లక్షలు ఇచ్చిన తాండ్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కాయితీ ఆశాదీప్‌రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయిరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, ఎల్లమ్మ, జహంగీర్, జయసింహారెడ్డి, బాలకిష్టయ్య, మాజీ సర్పంచ్‌లు ఆనంద్, రాములు, రాకేష్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధే ధ్యేయం

కల్వకుర్తిరూరల్: మత్స్యకారుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కల్వకుర్తి మండలం, యంగంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చెరువులో చేపపిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఆనంద్‌కుమార్, రాకేష్‌శర్మ, జమ్ముల శ్రీకాంత్, సంతుయాదవ్, కౌన్సిలర్ రవి తదితరులు పలువురు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


వరికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ భాస్కర్‌రావు

వెల్దండ: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని సింగిల్‌విండో చైర్మన్ భాస్కర్‌రావు పేర్కొన్నారు. సోమవారం సింగిల్‌విండో కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్‌విండో చైర్మన్ మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటను కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. 9 క్లస్టర్లు ఉండగా మండలానికి ఆరు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. కొట్ర, చెదురుపల్లి, బొల్లంపల్లి, వెల్దండ, రాచూర్, చెర్కూర్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం వరి ధాన్యానికి గ్రేడ్–ఏ రూ.2320, గ్రేడ్–బీ రూ. 2300 చొప్పున ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందన్నారు. అదే విధంగా అదనంగా సన్న రకం వరిధాన్యానికి ప్రభుత్వం రూ 500లు బోనస్ ఇస్తుందన్నారు. సింగల్‌విండో బ్యాంక్ ద్వారా దీర్ఘకాలిక, స్వల్ప కాలిక రుణాలను అందిస్తున్నామన్నారు. మండల వ్యవసాయ అధికారిణి శోభారాణి, వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, డైరెక్టర్లు మట్ట వెంకటయ్యగౌడు, శేఖర్‌ముదిరాజ్, నాగులునాయక్, గండయ్య, జంగయ్యయాదవ్, నాయకులు ఎర్రశ్రీను ముదిరాజ్, తిరుపతిరెడ్డి, సాయికుమార్, నాగయ్య, నర్సింహ్మా, సిబ్బంది శ్రీనివాసులు, వెంకట్‌రెడ్డి, ఏఈఓలు తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

పాఠశాలకు మైక్‌సెట్ వితరణ

పెద్దకొత్తపల్లి: కొత్తపేట ప్రాథమిక పాఠశాలకు వాసవీక్లబ్ రీజినల్ చైర్మన్ పోలిశెట్టి మల్లేశ్వర్, జోనల్ చైర్మన్ పోలిశెట్టి ఉమాదేవి ఆధ్వర్యంలో మైక్‌సెట్‌తోపాటు 32 మంది విద్యార్థులకు పలకలు, నోటుపుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలల అభివృద్ధి కోసం వాసవీక్లబ్ ఎంతో కృషి చేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో జోనల్ చైర్మన్ చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి గుంత సుధాకర్, కోశాధికారి జనుంపల్లి ప్రవీన్‌కుమార్, వాసవీక్లబ్ అధ్యక్షురాలు సువర్ణ, కార్యదర్శి గుంత హైమావతి, కోశాధికారి పద్మ, స్వాతి పాల్గొన్నారు.

మైనింగ్ తవ్వకాలను నిలిపివేయాలి

బల్మూర్: మండలంలోని మైలారం గుట్టపై మైనింగ్ తవ్వకాల పనులను వెంటనే ఆపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం సీపీఎం బల్మూర్, లింగాల ఏరియా ఆరో మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామస్తుల అభిప్రాయాలను సేకరించకుండానే మైనింగ్ తవ్వకాలకు అనుమతులు ఇవ్వడం సరికాదన్నారు. ప్రజలు వ్యతిరేకిస్తున్న గుట్టపై మైనింగ్ తవ్వకాలు చేయడం చట్ట విరుద్ధమన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు దేశ్యానాయక్, మల్లేష్, లాల్‌అహ్మద్, శంకర్‌నాయక్, భాస్కర్, మహేందర్, ఆంజనేయులు, అరుణ పాల్గొన్నారు.

ఎల్‌ఐసీ ఏజెంట్ల ధర్నా

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని ఎల్‌ఐసీ కార్యాలయం వద్ద సోమవారం ఎల్‌ఐసీ ఏజెంట్లు నల్లా బ్యాడ్జీలు ధరించి ధర్నా చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కల్వకుర్తి లియాపి యూనిట్ అధ్యక్షుడు వెంకటయ్య మాట్లాడుతూ పెంచిన ప్రీమియం తగ్గించాలని పాలసీదారులకు మెరుగైన సేవలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి రాంగోపాల్‌రెడ్డి, శిదిరె శ్రీనివాసులు, బాలస్వామిగౌడ్, కొండూరు కృష్ణయ్య, అశోక్, సత్యనారాయణ పలువురు పాల్గొన్నారు.

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సదానందంగౌడ్

కల్వకుర్తిరూరల్: అతిథి అధ్యాపకుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సదానందంగౌడ్ నియామకం అయ్యారు. సోమవారం హైదరాబాద్‌లోని నాంపల్లిలో రాష్ట్ర నాయకుల సమవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి పట్టణానికి చెందిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సదానందం గౌడ్‌ను నియమించారు.

పశువైద్యాధికారిగా ప్రవీణ్

ఉప్పునుంతల: మండల పశువైద్యాధికారిగా ప్రవీన్ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పనిచేసిన పశువైద్యాధికారి నరేందర్ రెండు నెలల కిందట హైదరాబాద్‌కు బదిలీ కాగా ఆయన స్థానంలో ప్రవీణ్ బాధ్యతలు స్వీకరించారు.

నేడు జాబ్‌మేళా

నాగర్‌కర్నూల్‌రూరల్: మండలంలోని గగ్గలపల్లి తేజా కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో ఎంపీ మల్లు రవి, కలెక్టర్ సంతోష్ ఆధ్వర్యంలో మంగళవారం జాబ్‌మేళా నిర్వహిస్తున్న ఎంపీడీఓ కోటేశ్వర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐ, డిప్లొమా, బీటెక్, ఇంటర్ ఉత్తీర్ణులైన వారు అర్హులని పేర్కొన్నారు.

ఎస్‌ఐగా గురుస్వామి

తాడూరు: మండల ఎస్‌ఐగా గురుస్వామి సోమవారం బా ధ్యతలు చేపట్టారు. ఎస్‌ఐగా విధులు నిర్వహించిన మహేష్ ఉండవల్లికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో బల్మూరులో విధులు నిర్వహించిన గురుస్వామి తాడూరు ఎస్‌ఐగా నియమితులయ్యారు.

ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

బిజినేపల్లి: మాలలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి సామ మహేష్ అన్నారు. ఈ నెల 27వ తేదీన నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాలలో నిర్వహించే మాలల ఆత్మగౌరవ బహిరంగ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఆయన విడుదల చేశారు. తెలంగాణ మాల మహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూన నిరంజన్, జిల్లా యోజన విభాగం అధ్యక్షుడు ఎద్దుల ఉదయ్, నాయకులు రాజేంద్రప్రసాద్, వెంకటేష్, చెన్నయ్య, శశి, మల్లేష్, రాజు, చెన్నయ్య, శ్రీనివాసులు, సుధాకర్, భగవంతు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

కోడేరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమస్యలు పరిష్కరించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్ అన్నారు. సోమవారం కళాశాలను ఆయన సందర్శించారు. ల్యాబ్, లైబ్రరీ, కంప్యూటర్లు పని చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో రాజేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివి


రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు


పోలీసు అమరవీరులకు నివాళి అర్పిస్తున్న కొల్లాపూర్ పోలీసులు

అచ్చంపేట రూరల్: పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. సోమవారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం పురస్కరించుకొని డివిజన్ పోలీసు, లయన్స్ క్లబ్ ఆఫ్ అచ్చంపేట ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని డీఎస్పీ ప్రారంభించి మాట్లాడారు. ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోలీసులు పని చేయడం అభినందనీయమన్నారు. శిబిరంలో 180 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో సీఐ రవీందర్, ఎస్‌ఐలు రమేష్, వెంకట్‌రెడ్డి, పవన్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మోక్తాల వెంకటేష్, నరేష్, శ్రీనివాసులు, బాలాజీ, శంకర్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కొల్లాపూర్: పట్టణంలోని పోలీసుస్టేషన్ ఆవరణలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. అమరవీరులకు పోలీసుసిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అమరవీరులకు గౌరవ వందనం చేశారు. ఏఎస్‌ఐ రామస్వామి గౌడ్, హృషికేష్, పోలీసులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి


రికార్డులు తనిఖీ చేస్తున్న అధికారులు

వంగూరు: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి లక్ష్మణ్ అన్నారు. మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ బీమానాయక్‌తో కలిసి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం రిజిస్టర్లను తనిఖీ చేశారు. వారి వెంట మండల వైద్యాధికారి శృతి, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రజావాణిని వినియోగించుకోవాలి


ప్రజావాణికి హాజరైన అధికారులు

చారకొండ: ప్రజావాణిని ప్రజలు వినియోగించుకోవాలని తహసీల్దార్ సునీత అన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజవాణిలో ఎలాంటి ఫిర్యాదులు అందలేదని పేర్కొన్నారు. మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజావాణికి ఆయా శాఖల సంబంధిత అధికారులు అందరు విధిగా హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌ఐ భరత్, పశువైద్యాధికారులు మధర్, ఐకేపీ ఏపీఎం బాలచందర్, ప్రాథమిక ఆరోగ్య సూపర్‌వైజర్ ఎన్‌డీవీ చారి తదితరులు ఉన్నారు.

శాయిన్‌పల్లి పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్


చికిత్స అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు

బిజినేపల్లి: మండలంలోని శాయిన్‌పల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ పాయిజన్ కావడంతో 10 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన సోమవారం సాయంత్రం వెలుగు చూసింది. స్థానికుల కథనం ప్రకారం.. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం తిన్న తర్వాత కొందరు అస్వస్థతకు గురి కావడంతో ఉపాధ్యాయులు గుట్టుచప్పుడు కాకుండా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం వారికి ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు చెప్పిన తర్వాత తిరిగి పాఠశాల వద్ద వదిలి వెళ్లారు. ఈ విషయమై ఎంఈఓ రఘునందన్‌రావును వివరణ కోరగా ఈ విషయం తన దృష్టికి రాలేదని, దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తానన్నారు.

జడ్జి మిధున్‌తేజ బదిలీ

కొల్లాపూర్: పట్టణ జూనియర్ సివిల్‌కోర్టు మెజిస్ట్రేట్ ఆర్‌వీఎస్‌ఎస్ మిధున్‌తేజ అలంపూర్ కోర్టుకు బదిలీ అయ్యారు. సోమవారం కోర్టు హాల్‌లో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. మెజిస్ట్రేట్ జ్యోత్స్న గుంటితో పాటు న్యాయవాదులు ఆయనను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్నె శ్రీహరి, న్యాయవాదులు ఉన్నారు.

అసత్య ప్రచారం సరికాదు

నాగర్‌కర్నూల్: మండలంలోని జటప్రోలు జెడ్పీహెచ్‌ఎస్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయుడిపై అసత్య ప్రచారాన్ని డీఈఓ గోవిందరాజులు సోమవారం ఓ ప్రకటనలో ఖండించారు. అధికారికంగా డిప్యూటేషన్‌పై విద్యాశాఖ కార్యాలయంలో ఉపాధ్యాయుడు సేవలు అందించారని పేర్కొన్నారు. పాఠశాల విధులకు డుమ్మా కొడుతున్నట్లు వస్తున్నటువంటి వార్తలు పూర్తి నిరాధారం అని తెలిపారు.

దరఖాస్తు చేసుకోవాలి

తెలకపల్లి: మండలంలోని రాకొండ కస్తూర్బా పాఠశాలలో ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ఓప్రకటనలో తెలిపారు. స్కావెంజర్, అటెండర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తునట్లు పేర్కొన్నారు. మండలానికి చెందిన ఎస్సీ, ఎస్టీ మహిళలు 7 వతరగతి ఉత్తీర్ణులైన వారు స్కావెంజర్ పోస్టుకు, అటెండర్ పోస్టుకు 10వ తరగతి పాసైన ఓసీ మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 22వ తేదీ వరకు ఎంఈఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

తెలకపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని లక్నారం, గోలగుండం, జంగమోనిపల్లి పాఠశాలలను సందర్శించి తనిఖీ చేశారు. పాఠశాలలో ప్రారంభమైన ఎస్‌ఏ 1 పరీక్షలను ఆయన పర్యవేక్షించారు. అనంతరం లక్నారంలోని పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలన్నారు. కార్యక్రమంలో శ్యాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాంపురం రోడ్డును పరిశీలించిన డీఈ

చారకొండ: మండల కేంద్రం నుంచి రాంపురం గ్రామానికి 4 కిలోమీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.3.5 కోట్లు మంజూరు అయ్యాయి. ఈ మేరకు సోమవారం డీఈ చంద్రకళ రోడ్డు నిర్మాణం కోసం మెజర్‌మెంట్‌ను వేశారు. వారంలో రోడ్డుకు సంబంధిత పూర్తి వివరాలతో ఎస్టిమేషన్, రిపోర్టుతో టెండర్ ప్రక్రియ పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

వివాహిత ఆత్మహత్య

నాగర్‌కర్నూల్ క్రైం: ఉరేసుకొని వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని పెద్దాపూర్‌లో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పెద్దాపూర్ గ్రామానికి చెందిన పవిత్ర (23) ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతదేహన్ని జిల్లా కేంద్రంలోని జనరల్ ఆస్పత్రికి మార్చురీకి తరలించారు.

భూసమస్యలను పరిష్కరించాలి


మాట్లాడుతున్న బాలు

తాడూరు: అసైన్డ్ భూములపై టీఓటీ 1997 చట్టం ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకొని భూసమస్యలు పరిష్కరించాలని ఇంటర్‌నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా ఉపాధ్యక్షుడు కొట్ర బాలు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసైన్డ్ భూములు వారసత్వం ప్రకారంగా అనుభవించడానికి మాత్రమే హక్కు ఉంటుందన్నారు. ఇతరుల పేర్ల మీద బదలాయింపు, అమ్మడం, కౌలు ఇవ్వడం చట్ట విరుద్ధమన్నారు. కార్యక్రమంలో భగవంత్, చంద్రయ్య, రవి, జహంగీర్ పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ విద్యార్థినికి ఆర్థికసాయం



విద్యార్థినిని సన్మానిస్తున్న నాయకులు

వెల్దండ: మండల కేంద్రానికి చెందిన హాసిని నీట్ పరీక్షలో 531 మార్కులు సాధించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో ఎంబీబీఎస్ సీట్ సాధించింది. సోమవారం ఎంబీబీఎస్ విద్యార్థిని శాలువాలతో సన్మానించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దుర్గాప్రసాద్, నరేషచారి, అంజయ్యచారి, పాండురంగాచారి, ప్రసాద్‌చారి, నరసింహ, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

నష్టపరిహారానికి కృషి

కొల్లాపూర్ రూరల్: మండలంలోని ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం అందేలా కృషి చేస్తామని మండల వ్యవసాయ అధికారి చిన్న హుస్సేన్ అన్నారు. సోమవారం ఎల్లూరు, ముక్కిడిగుండం, నార్లాపూర్, మొలచింతపల్లి గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులతో కలిసి ఆయన వరి, మినుము పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దెబ్బతిన్న పంటల వివరాలను ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. రైతులకు నష్టపరిహారం వచ్చే విధంగా చూస్తామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు అంబిక, మోహన్, మౌనిక, తదితర రైతులు పాల్గొన్నారు.

చేప పిల్లల విడుదల


కొత్తకుంటపల్లి శివారు కుంటలో చేపపిల్లలను వదులుతున్న మత్స్యకారులు

లింగాల: ప్రభుత్వం మత్స్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం మండలానికి 6 లక్షల చేప పిల్లలను సరఫరా చేసింది. వర్షాలకు చెరువులు, కుంటలలో భారీగా నీరు చేరడంతో మత్స్య సహకార సంఘాలకు ఉచితంగా వివిధ రకాల చేప పిల్లలను సరఫరా చేసింది. మండలంలో 12 మత్స్య సహకార సంఘాలు ఉండగా 96 చెర్వులు, కుంటలు ఉన్నాయి. కాగా గతంలో 12 లక్షల వరకు చేప పిల్లలను పంపిణీ చేయగా ప్రస్తుతం సగం మాత్రమే సరఫరా చేశారని మత్స్య సహకార సంఘాల నాయకులు అసహనం వ్యక్తం చేవారు. చేప పిల్లలను జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు వాకిట ఆంజనేయులు పరిశీలించారు. అనంతరం మత్స్య సహకార సంఘం నాయకులు చెరువులు, కుంటలలో చేపపిల్లలను వదిలారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు


పాఠశాలను తనిఖీ చేస్తున్న ఇన్‌చార్జ్ ఎంఈఓ చంద్రుడు

వెల్దండ: విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఇన్‌చార్జ్ ఎంఈఓ చంద్రుడు హెచ్చరించారు. సోమవారం మండలంలోని గుండాల, చెదురుపల్లి, చల్లపల్లి, బండోనిపల్లి, చొక్కన్నపల్లి, ఈదమ్మబండతండా, దేశిగానితండా, ఉబ్బగట్టుతండా పాఠశాలలను ఎంఈఓ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరుశాతం, మధ్యాహ్న భోజనం, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్‌ఎల్‌ఎన్‌లో పొందిన శిక్షణ ప్రకారం విద్యార్థులు విద్యను బోధించాలన్నారు. కార్యక్రమంలో సీఆర్‌పీ చంద్రశేఖర్, పెంటయ్య, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

తెగుళ్ల నివారణకు చర్యలు


తెగుళ్లను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

వెల్దండ: వేరుశనగ పంటలకు సోకుతున్న తెగుళ్ల నివారణకు రైతులు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి శోభారాణి పేర్కొన్నారు. సోమవారం గుండాల, వెల్దండలో వేరుశనగా పంటలను ఆమె పరిశీలించారు. ప్రస్తుతం పంటలకు వేరు కుళ్లు తెగుళ్ల ఉధృతంగా ఉందని తెలిపారు. వాటి నివారణకు మందులను పిచికారీ చేయాలన్నారు. వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలన్నారు. అనంతరం పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఓ సురేష్‌గౌడు, రైతులు తదితరులు ఉన్నారు.

పంటల సస్యరక్షణతో అధిక దిగుబడులు

చారకొండ: పంటల సస్యరక్షణతో అధిక దిగుబడులు సాధ్యమని వ్యవసాయ అధికారి తనూజరాజ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం వరిపంటను ఆశిస్తున్న ఆకు ముడత పురుగు, సుడిదోమ అధికంగా ఉందని గుర్తించారు. దీని నివారణకు పిచికారీ మందుల గూర్చి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఈఓ, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుల పరిశీలన


దరఖాస్తులను పరిశీలిస్తున్న అధికారులు

చారకొండ: ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను పరిశీలించి, క్రమబద్ధీకరణ చేపడుతున్నట్లు ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులకు సంబంధించిన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎల్‌ఆర్‌ఎస్ 530 దరఖాస్తులకు గాను 100 పరిశీలించారు. వారి వెంట ఎంపీఓ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి గణేష్ తదితరులు ఉన్నారు.

మహిళల రక్షణ కోసమే షీటీం


విద్యార్థులతో మాట్లాడుతున్న షీటీం ఇన్‌చార్జ్

తాడూరు: మహిళల, విద్యార్థినుల రక్షణ కోసమే షీటీం ఏర్పాటు చేసినట్లు జిల్లా షీటీం ఇన్‌చార్జ్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కూచుకుళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మహిళల రక్షణ, పోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులను, మహిళలను ఆకతాయిలు వేధిస్తే నిర్భయంగా షీటీంలను సంప్రదించాలన్నారు. డయల్ 100, లేదా 8712657676 నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలపాలని కోరారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ శ్రీలత, ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, షీటీం సభ్యులు వెంకటయ్య, వెంకట్, రాధిక తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన విద్యుత్ సేవలు అందిస్తాం


ఏడీఈని సన్మానిస్తున్న నాయకులు

కల్వకుర్తిరూరల్: రెవెన్యూ డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందిస్తామని విద్యుత్ ఏడీఈ శంకరయ్య పేర్కొన్నారు. సోమవారం కల్వకుర్తి ఏడీఈగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు జిల్లా కార్యదర్శి శ్రీను ఆధ్వర్యంలో ఏడీఈని సన్మానించారు. డివిజన్ కార్యదర్శి పాలాది పరశురాం, పరంజ్యోతి, శేఖర్‌రెడ్డి పలువురు పాల్గొన్నారు.

కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడిగా ఫసియుద్దీన్

నాగర్‌కర్నూల్ క్రైం: జిల్లా డిస్ట్రిక్ట్ వక్ఫ్ ప్రొటెక్షన్, కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడిగా సయ్యద్ ఫసియుద్దీన్‌తో పాటు మరో ఇద్దరిని నాన్ గవర్నమెంట్ సభ్యులుగా నియమిస్తూ కలెక్టర్ బదావత్ సంతోష్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని ఆస్తుల పరిరక్షణ, వక్ఫ్ బోర్డ్ అభివృద్ధి కోసం కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు పాటుపడతారని పేర్కొన్నారు. సభ్యులుగా మహమ్మద్ నజీరుద్దీన్, ఖాజా బేగంలను నియమించారు.

సంక్షేమబోర్డుతో కార్మికులకు న్యాయం

కొల్లాపూర్: హమాలీ సంక్షేమబోర్డుతో కార్మికులకు న్యాయం చేకూరుతుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో హమాలీలతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమబోర్డు ఏర్పాటు చేయకపోవడంతో హమాలీలు అన్ని రకాలుగా నష్టపోతున్నారన్నారు. హమాలీలకు విశ్రాంతి భవనాలు నిర్మించాలని, డబుల్‌బెడ్రూం ఇళ్లు కేటాయించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని ఆయన తెలిపారు.

ఓర్వలేకనే విమర్శలు

బిజినేపల్లి: ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీఆర్‌ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రామ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే రూ.2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. నాయకులు మాధవులు, బాలరాజ్, హర్షవర్ధన్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, లక్ష్మయ్య, వెంకటయ్య, సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

లింగాల: మండలంలోని బాకారం, మాడాపూర్ గ్రామాల్లో సోమవారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవ సమితి, ఇందూ జ్ఞాన వేదిక అచ్చంపేట, నాగర్‌కర్నూల్ కమిటీ ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత, వంద అనుబంధ గ్రంథాల పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. భగవద్గీతలో ఉన్న ధర్మాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని కోరారు. పలు రకాల గ్రంథాలను ప్రజలకు ఉచితంగా అందజేశారు. మనోహర్, సాయిశంకర్ శ్రేష్ఠి, ఆంజనేయులు, తిరుపతి, నర్సింహా, స్వప్న ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

తెలకపల్లి: ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ నరేష్ తెలిపిన వివరాలు ప్రకారం మండలంలోని కమరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ తప్పెట రోహిత్ మండలంలోని నడిగడ్డ గ్రామ సమీపంలోని దుందుబీ వాగు నుంచి అక్రమంగా ఇసుకను నింపుకొని తరలిస్తుండగా మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల వద్ద ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. డ్రైవర్ రోహిత్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.